TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం    ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి    జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in    94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్    సంపుటి : 01    సంచిక : 127    శుక్రవారం, మే 29, 2026 ,    పేజీలు - 4    వెల: 1/-

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

## ఆధార్ తరహాలో యూనిక్

# ఐడెంటిటీ నంబర్

◆ పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలన్న సీఎం
◆ ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా కార్డులు ఉండాలని సూచన
◆ ఆధార్ తరహాలో నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న రేవంత్?



**హైదరాబాద్:**పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్?రెడ్డి సూచించారు. ఎవరికి ఎంత లబ్ధి జరుగుతుందో తెలిసేలా ఈ కార్డులు ఉండాలన్నారు. అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రేవంత్?రెడ్డి సూచించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలనూ సేకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు'ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు.సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయప డ్డారు.ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలని తెలిపారు.

## ఫ్యూచర్ సిటీతో యువతకు పండుగే



**హైదరాబాద్:**ప్రపంచానికే తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిష్టాత్మక "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఫ్యూచర్ సిటీపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్లోబల్ సిటీగా అభివృద్ధిఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా వేగంగా పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభంపై త్వరలో రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో తీసుకునే ప్రతి నిర్ణయం, ప్రతి నిర్మాణం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో పనిచేస్తోం దన్నారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులు రాబోయే తరాలకు ఆధునిక తెలంగాణ నిర్మాణానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఇప్పటికే పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, గ్లోబల్ ప్రెజెన్స్ కలిగిన అనేక ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేగవంతంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.

## ఎన్టీఆర్‌కు 'భారతరత్న' ఇవ్వాలి ఆయన

# తెలుగుజాతి సెంటిమెంట్!



**అమరావతి:** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ చంద్రబాబు నాయుడు ఒక సంచలన చేశారు."యుగపురుషుడు ఎన్టీఆర్ గారికి దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' ఇవ్వాలని మేము కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం, కోరుతున్నాం. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీ ఆర్‌ను సత్కరించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవం. ఎందుకంటే ఎన్టీఆర్ అంటే కేవలం ఒక పేరు కాదు.. ఆయన ప్రతి తెలుగువాడి 'తెలుగుజాతి సెంటిమెంట్'" అని చంద్రబాబు కొనియాడారు.9 నెలల్లోనే సీఎం.. జాతీయ రాజకీయాల్లో చక్రం!ఎన్టీఆర్ సాధించిన రాజకీయ రికార్డులను, తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఒక సాధారణ ఉద్యోగిగా తన జీవితాన్నిమొదలు పెట్టి.. ఆ తర్వాత తన స్వయంకృషితో సినిమా ఇండస్ట్రీలో తిరుగులేని 'సినిమా స్టార్'గా ఎదిగిన మహానుభావుడు ఎన్టీఆర్. ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆయన రాజకీయ పార్టీని స్థాపించి, పార్టీ పెట్టిన కేవలం 9 నెలల స్వల్ప వ్యవధిలోనే ముఖ్యమంత్రిఎదగడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైంది. కేవలం ఒక ప్రాంతీయ పార్టీగా ప్రస్థానాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ.. ఎన్టీఆర్ గారి నాయకత్వంలో జాతీయ రాజకీయాల్లోనూ అత్యంత కీలకమైన పాత్ర పోషించిందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు భరోసా.. రైతులకు నేస్తం!ఎన్టీఆర్ పాలన, ఆయన ఆశయాల గురించి చంద్రబాబు నాయుడు భావోద్వేగంగా మాట్లాడారు. "ఎన్టీఆర్ అంటే పేద ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా. అలాగే రైతులకు ఆయన ఎల్లప్పుడూ ఒక నిజమైన నేస్తంలా అండగా నిలిచారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా ప్రేమించే ఏకైక ప్రజా నాయకుడు ఆయన. తన జీవితంలో ఎంతటి కష్టాలు ఎదురైనా.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ గారు ఎప్పుడూ వీడలేదు" అని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ గారు నమ్మిన సిద్ధాంతమే నేటికీ తెలుగుదేశం పార్టీని నడిపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం, ప్రగతి కోసం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు.

## ధాన్యం తడిసినా దిగులు వద్దు మద్దతు ధరతో

# కొనుగోలు చేస్తాం



**హైదరాబాద్:** రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులతో కలిసి ఆయన ధాన్యం కొనుగోళ్లపై ఒక ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వడ్ల కొనుగోలు ఎలా జరుగుతుందో కలెక్టర్ అనురాగ్ జయంతి మంత్రులకు వివరించారు. ఈ సమావేశానికి ముందే మంత్రుల బృందం యాదగిరిగుట్ట పరిధిలోని వంగపల్లి ఐకేపీ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చే నాలుగు రోజుల పాటు అధికారులు, సిబ్బంది అంతా చాలా అలర్ట్‌గా ఉండాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ఎలాంటి నష్టం జరగకుండా వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు. ఇందుకోసం అవసరమైతే ప్రైవేట్ లారీలు, ట్రాక్టర్లను వాడుకోవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 1 నాటికి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంట దిగుబడి వచ్చిందని, రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కేవలం రాజకీయం కోసమే యాత్రలు చేస్తున్నారని విమర్శించారు.మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇక్కడ బస్సు యాత్రలు చేయడం కాదు, ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం నుంచి ధాన్యం కొనుగోళ్లకు రావాల్సిన నిధులను తీసుకురావాలని సవాల్ విసిరారు. అసలు వడ్ల గురించి కనీస అవగాహన లేని వాళ్లు కూడా ఈరోజు రైతుల గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు.

## సీఎం పదవికి సిద్ధరామయ్య

# రాజీనామా



**కర్ణాటక:** రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోయాయి. గత కొంతకాలంగా ఊగిసలాడుతున్న నాయకత్వ మార్పు ఎట్టకేలకు ఖరారైంది. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. దీంతో మూడేళ్ల సిద్ధరామయ్య ప్రభుత్వానికి తెరపడగా.. కొత్త ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. శుక్రవారం సీఎల్పీ భేటీ జరగనుంది. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ను ఎన్నుకోనున్నారు. సాయంత్రం సిద్ధరామయ్య ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో సోనియా, రాహుల్ గాంధీలను కలవనున్నారు. గురువారం ఉదయం బెంగళూరులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. క్యాబినెట్ సహచరులతో సిద్ధరామయ్య ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కాస్తా ఆయన వీడ్కోలు సమావేశంగా మారిపోయింది. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తాను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో కాబోయే సీఎం డీకే శివకుమార్‌తో పాటు మంత్రులందరూ పాల్గొన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి, రాష్ట్ర పగ్గాలను డీకే శివకుమార్‌కు అప్పగించాలని కాంగ్రెస్ హైకమాండ్ తనను కోరినట్లు సిద్ధరామయ్య భావోద్వేగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్.. సిద్ధరామయ్యను , ఆయన పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకోవడం గమనార్హం.

# ఫ్యూచర్ సిటీ

## దేశానికే తలమానికం కానుంది

- ఫ్యూచర్ సిటీలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పర్యటన
- ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ భవనం నిర్మాణ పనుల పరిశీలన
- స్కిల్ యూనివర్సిటీ పనుల పరోగతి పరిశీలించిన మంత్రులు



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు.అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి : ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందని తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతుందని పేర్కొన్నారు.నగర అభివృద్ధి పనులకు మరింత వేగం : ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు.'లక్షలాది మందికి ఉపాధి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే ఒక మంచి ఆలోచనతో ఫ్యూచర్ సిటీ.

## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం

# కీలక నిర్ణయం

- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21 నిర్వహించే రీటెస్ట్‌లో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్ తయారీ నుంచి ఫలితాల వరకు నిశితంగా పరిశీలించనుంది. ఢిల్లీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## హైదరాబాద్ మైత్రీవనం చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్




**హైదరాబాద్, మే 28:** నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) భారీ కాంస్య విగ్రహం హైదరాబాద్ అమీర్‌పేటలోని మైత్రీవనం చౌరస్తాలో కొలువుదీరింది. నూతనంగా ఏర్పాటుచేసిన 23 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (గురు వారం) ఘనంగా ఆవిష్కరించారు. గతం లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మైత్రీ వనం కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. నగరంలోని ఎన్టీఆర్ అభిమానుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి మరీ ఆవిష్కరించారు.ఈ విగ్రహ ఏర్పాటు ప్రక్రియ విజయవంతం కావడంలో స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ విగ్రహ స్థాపన పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. నగర నడిబొడ్డున ఎన్టీఆర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల నందమూరి అభిమానులు, తెలుగు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, భారీ సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన జిల్లా యంత్రాంగం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చొరవతో వేగవంతమైన చర్యలు**

**నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో ఈ నెల 27వ తేదీ తెల్లవారుజామున కురిసిన అకాల వర్షాల కారణంగా రామారెడ్డి, దోమకొండ, సదాశివనగర్ , మాచారెడ్డి మండలాల పరిధిలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో (ఫ్రాజం) పాక్షికంగా, పూర్తిగా తడిసిన ధాన్యం నిల్వలు నమోదయ్యాయి. సుమారు 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యం వర్ష ప్రభావానికి గురైన సందర్భంగా అధికారులు జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో తహసీల్దార్లు, సివిల్ సప్లైస్ అధికారులు, ఐ=ఐూలు, ఐజూలు,ఫ్రాజ ఇన్‌చార్జీలు , ఫీల్డ్ స్థాయి సిబ్బంది వెంటనే కొనుగోలు కేంద్రాలకు చేరుకుని చర్యలు చేపట్టారు.ప్రభావితమైన 1,064 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పార్బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి భద్రపరిచారు. ధాన్యం మరింత దెబ్బతినకుండా ఉండేందుకు రవాణా, అన్‌లోడింగ్ , నిరంతర పర్యవేక్షణ ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు .జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి తీసుకున్న చర్యలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.వాతావరణ హెచ్చరికలు మరిన్ని వర్షాల అవకాశాల దృష్ట్యా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనిఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,82,760 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, దాని విలువ రూ. 914.41 కోట్లుగా నమోదైంది. ఇందులో 3,27,996 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి రూ. 783.57 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మొత్తం చెల్లింపుల శాతం 86 శాతానికి చేరుకుందన్నారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణకు, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు, రవాణా చెల్లింపుల ప్రక్రియలను సజావుగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు పర్యవేక్షిస్తున్నదని కలెక్టర్ తెలిపారం

## మాచారెడ్డి మండలంలోని లచ్చపేట మహాబాల రైస్ మిల్ లక్ష్మీరావులపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ కలిసి గురువారం సందర్శించి పరిశీలించారు.

**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి. కరుణాకర్**



ఈ సందర్భంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లు, అన్‌లోడింగ్ ప్రక్రియ, రవాణా ఏర్పాట్లను సమీక్షించారు. ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.బక్రీద్ పండుగ సందర్భంగా డ్రైవర్ల కొరత లేకుండా రవాణా కార్యకలాపాలకు



అంతరాయం కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఇటీవల రవాణాదారులతో సమావేశం నిర్వహించి, నిరంతర రవాణా సేవలు కొనసాగించాలని ఆదేశించారు.వరి రవాణాలో పాల్గొంటున్న డ్రైవర్ల సేవలను అభినందిస్తూ, ముఖ్యంగా మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రవాణాదారులు, డ్రైవర్లు అభినందిస్తూ, వరి ధాన్యం సకాలంలో తరలింపునకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**- ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి**

**- వేములవాడ రూరల్, బోయినిపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**







**వేములవాడ రూరల్, బోయినిపల్లి, మే - --నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి**

రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి**



పండుగ సమయంలో కూడా వరి ధాన్యం రవాణా సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారికి



ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ ఇదే చొరవతో పని చేయాలి

**- జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు**

**- తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, మే -28**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర



సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# కాలు ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అందజేత


**- సకాలంలో రక్తాన్ని అందజేసిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కస్వ సుజిత్**

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో ప్రమాదంలో గాయపడిన భూమయ్య (48)కు కాలు ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావాల్సిన రక్తాన్ని పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కస్వ సుజిత్ సహకారంతో సకాలంలో అందజేయడం జరిగిందని



అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడం వలన పట్టణంలోని రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు పూర్తిగా తగ్గిపోవడం జరిగిందని చాలామంది రక్తదానం చేయడం వలన బలహీనతలు ఏర్పడతాయని ముం దుకు రావడంలేదని రక్త దానం చేసే వారికి ఎలాంటి బలహీనతలు ఏర్పడ మని ప్రతి సంవత్సరం రెండుసార్లు రక్తదానం చేయడం వలన గుండెజబ్బు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేలు తెలియజేయడం జరిగిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రక్త దానానికి ముందుకు వచ్చిన సుజిత్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం , కోశాధికారి కస్వ వెంకటేష్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ లు పాల్గొనడం జరిగింది

# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

**- 600 మెట్రిక్ టన్నుల తడిసిన**


**- ధాన్యాన్ని కొనుగోలు చేశాం..**

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**- జిల్లా కలెక్టర్ వెల్లడి**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి. కరీంనగర్**

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు,




లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగ ర్‌లో 40 క్వింటాళ్లు, నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలినకేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

# జూన్ 6 వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతాయి: మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, మే 28 :** తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. హామాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో ఆలస్యం.. పెద్దపల్లిలో మూడు గోడౌన్స్ అలాట్‌మెంట్ చేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. హామాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. సింగరేణి నుంచి 40 లారీలు, మైనింగ్ శాఖ నుంచి 40 లారీలను కేటాయించామని అన్నారు. మొత్తం 80 లారీలతో త్వరలోనే రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొని మిల్లులకు తరలిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర: మంత్రి అడ్లూరి

ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈరోజు(గురువారం) జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడం ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో లో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు.

# ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే



**నల్గొండ, మే 28 :** బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగనిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఇదని వ్యాఖ్యానించారు. నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. బక్రీద్ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని... ఇది మానవాళికి ఒక గొప్ప జీవన సందేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'భారత్ జోడో' యాత్ర చేపట్టారని ప్రస్తావించారు. అన్నివర్గాలు, అన్నిమతాల ప్రజలు సమానమేనని, అందరు కలిసి మెలిసి ఉండాలనే గొప్ప సందేశంతో 'భారత్ జోడో' యాత్ర చేశారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించడంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అనడానికి ఇది ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. నల్గొండలో మతసామరస్యానికి, గంగా – జమునా – తెహజీబ్‌కు నిలువెత్తు సాక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ పట్ల అక్కసు వెళ్లగక్కుతున్న టీడీపీ



**హైదరాబాద్ :** టీడీపీ నాయకుడు బక్కని నరసింహులు ఒక తెలంగాణ బిడ్డ అయి ఉండి తెలంగాణ పదం డిక్షనరీలో లేదనడం టీడీపీ అహంకార పూరిత చర్యలకు నిదర్శనం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. టీడీపీ మహానాడులో బక్కని నర్సింహులు కామెంట్స్‌పై జీవన్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ టీడీపీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జీర్ణించుకోలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ పట్ల టీడీపీకి ఉన్న అక్కసు వెళ్లగక్కుతున్నారు. నరసింహులు వ్యాఖ్యలు టీడీపీకి సంబంధం లేకుంటే తక్షణమే చంద్రబాబు నాయుడు ఖండించాలి. ఇంతవరకు నరసింహులు వ్యాఖ్యలను ఖండించకపోవటంతో ఆయన వ్యాఖ్యలను చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలుగా భావించాల్సి వస్తుంది. తెలంగాణ ఉద్యమాల గడ్డ.. నైజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి, నక్సల్ బరి ఉద్యమానికి ప్రతీక.. తెలంగాణ ఉద్యమం కోసం తన పదవిని త్యాగం చేసి, ఉద్యమ పార్టీ నెలకొల్పి, దేశంలో అన్ని పార్టీలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ఒప్పించి, రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ దక్కుతుందన్నారు.

# తెలంగాణకు టీడీపీ అవసరం ఉంది, లోకేష్ లాంటి డైనమిక్ లీడర్ కావాలి: జ్యోత్స్న



**అమరావతి,** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు సందర్భంగా టీడీపీ తెలంగాణ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అవసరం ఉందని ఆమె తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడి దిశానిర్దేశం తెలంగాణ రాష్ట్రానికి అవసరమని జ్యోత్స్న పేర్కొన్నారు. ఇక డైనమిక్ ఆలోచనలు ఉన్న నారా లోకేష్ వంటి నేత తెలంగాణకు కావాలని ఆమె కోరారు. అందుకే మళ్లీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని జ్యోత్స్న వెల్లడించారు. మహానాడులో భాగంగా తెలంగాణ విద్యాభివృద్ధి అనే తీర్మానం ప్రవేశపెట్టిన జ్యోత్స్న.. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలకు సామాజిక న్యాయాన్ని దివంగత నేత ఎన్టీఆర్ కల్పిస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు విస్తృత అవకాశాలు ఇచ్చారని జ్యోత్స్న గుర్తుచేశారు. భవిష్యత్ నైపుణ్యాన్ని నారా లోకేష్ ఇస్తున్నారని పేర్కొన్న జ్యోత్స్న.. దాన్ని తెలంగాణకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీని పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నడూ ఓట్ల కోసం రాజకీయం చేయదని తెలిపిన జ్యోత్స్న.. గత 22 ఏళ్లుగా రాష్ట్రంలో అధికారం లో లేకపోయినప్పటికీ.. పసుపు జెండాను మాత్రం తాము అనుక్షణం గుండెల్లో పెట్టుకుని.. కష్టపడి, పోరాడి నిలబడేవాడే తెలంగాణ కార్యకర్త అని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి అనేవి తెలుగుదేశం పార్టీ విధానమని జ్యోత్స్న వెల్లడించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ వేసిన పునాది వల్ల విద్యా విప్లవం రావాలని.. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ వంటి యూనివర్సిటీలు ర్యాంకింగ్‌లోనూ వెనుకబడ్డాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లు పేద పిల్లలకు గర్వంగా మారాలని.. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ భరోసాగా ఉండాలని జ్యోత్స్న పేర్కొన్నారు. చదువుకుని డిగ్రీలు ఉన్న యువతకు ఉద్యోగాలు రావాలని.. కానీ తెలంగాణలో ఇవేవీ రాలేదని చెప్పారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు పెద్దవి.. చేతలు శూన్యమని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలనలో విద్యా రంగంలో స్పష్టమైన టైం బౌండ్ రోడ్ మ్యాప్ కనిపించడం లేదని.. అంతేకాకుండా తెలంగాణకు ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రే లేకపోవడం మరో దౌర్భాగ్యం అని జ్యోత్స్న వివరించారు.

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు.. మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణలో ఇళ్లు లేని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేయగా.. పలువురు గృహప్రవేశాలు కూడా చేశారు. బుధవారం హైదరాబాద్ మూసాపేట పరిధిలోని కైత్లాపూర్ రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మునగర్‌కు చెందిన 62 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడతతో మాదిరిగా రెండో విడతలోనూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రం లోని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు. గృహ నిర్మాణంతో పాటు లబ్ధిదారులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కైత్లాపూర్ సముదాయంలో ఇంకా మిగిలి ఉన్న గృహాల కేటాయింపులో స్థానిక పేదలకు, వికలాంగులకు, జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన ఎవరూ నష్టపోకుండా పారదర్శకమైన విధానంలో కేటాయింపులు జరుగుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నగరంలో శరవేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం వంటి పనుల కోసం పక్కా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. పేదలకు నివాసయోగ్యమైన గృహాలను అందించడంతో పాటు.. స్థాయి విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం వారు నివసించే పరిసరాల్లో మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రభుత్వ విధానమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఈ ంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రీ-ప్రైమరీ



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రీ–ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా ఈ తరగతులను విస్తరిస్తున్న ప్రభుత్వం.. ఈ విద్యా సంవత్సరం (2026–27) నుంచే కొత్తగా 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ విభాగాలు ప్రారంభించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే చిన్నారులను ఆకర్షించేలా, ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన ప్రాథమిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం కొత్తగా అనుమతించిన ఈ 2,769 స్కూళ్లను రెండు ప్రధాన రీజియన్లుగా విభజించారు. ఇందులో క్యూర్ రీజియన్ పరిధిలో 529 విభాగాలు, నాన్ క్యూర్ రీజియన్ పరిధిలో 2,240 విభాగాలు ఉన్నాయి. ఈ ప్రీ–ప్రైమరీ విభాగాలను తక్షణమే ప్రారంభించేందుకు వీలుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నత స్థాయి ఆదేశాలు జారీ చేసింది. ఈ విభాగాల నిర్వహణ కేవలం భవనాలకే పరిమితం కాకుండా.. అత్యంత నైపుణ్యం కలిగిన సిబ్బందితో నడవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం వేతన ప్రాతిపదికన ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లను, చిన్నారుల సంరక్షణ కోసం ఆయాలను నియమించే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. దీనివల్ల స్థానికంగా ఉండే అర్హులైన వారికి ఉపాధి లభించడంతో పాటు పాఠశాలల పర్యవేక్షణ కూడా సమర్థవంతంగా జరుగుతుంది.

# మహాలక్ష్మికి స్మార్ట్ కార్డులు




**హనుమకొండ:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వ ప్రత్యేకంగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డుల జారీ చేయనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఆర్టీసీలో విద్యార్థులకు రాయితీ, ఉద్యోగులకు, ఇతరులకు నెలవారీగా సీజన్ పాస్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే తరహాలో మహాలక్ష్మిలకు స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక నుంచి ఆధార్ కార్డుకు బదులు స్మార్ట్ కార్డు చూపించాల్సి ఉంటుంది. జూన్ 2 నుంచి జారీస్మార్ట్ కార్డులు వచ్చే నెల 2వ తేదీ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ సన్నాహక సమావేశంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి ఈ విషయమై సమీక్షించారు. 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధుల కేటాయింపు ప్రతిపాదలను ఆర్థిక శాఖ మంత్రికి ఎం.డి. నాగిరెడ్డి వివరించడం తోపాటు స్మార్ట్ కార్డుల జారీకి సంబంధించిన వ్యయం గురించి వివరించారు. ఇందుకు ఆమోదం తెలుపడంతో తొలుత జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని, సాంకేతిక సమస్యలు పరిష్కరించుకొని జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కసరత్తు జరుగుతోంది. స్మార్ట్ కార్డుకు సంబంధించిన విధివిధానాలు ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని అధికారులకు ఇంకా అందలేదు. త్వరలో అందే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. ఏటీఎం తరహాలో చిప్‌తో కూడిన స్మార్ట్ కార్డు జారీ చేస్తారు. ముందుగా ఆధార్ కార్డు, ఒక ఫొటో సేకరించి మహాలక్ష్ముల ప్రాథమిక సమాచారం చిప్‌తో అనుసంధానిస్తారు. ఈ స్మార్ట్ కార్డులో లబ్ధిదారుడి పూర్తి వివరాలు, ఫొటో, క్యూఆర్ కోడ్ ఉంటాయి.

# సైబర్ మోసంలో డబ్బుపోగొట్టుకున్నారా – బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా 'డీజీ రక్ష'




**హైదరాబాద్ :** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ కేటుగాళ్లు రోజుకో కొత్త పంథాలో ప్రజల అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. చదువుకోని వారికంటే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారే ఎక్కువగా ఈ మోసాల బారిన పడుతున్నారు. పరువు పోతుందనో.. అవగాహన లేకనో.. ఫిర్యాదు చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. అలాంటి వారం దరికీ అండగా నిలుస్తోంది డీజీ రక్ష సంస్థ. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నారు ఆ సంస్థ సీఈవో రంజిత్. మరిన్ని విశేషాలు ఈ స్టోరీలో చూద్దాం. ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ డిజిటల్ మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. సైబర్ క్రైమ్ టీం వీటిని కట్టడి చేసేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. రోజుకో పంథాలో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సమస్యకు తమవంతు ప్రయత్నంగా పరిష్కారం చూపాలనుకున్నారు. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా డీజీ రక్ష సంస్థ ఏర్పాటు చేశారు.

అన్నింటిలోనూ అండగా నిలుస్తూ : రంజిత్.. డీజీ రక్ష సంస్థ వ్యవస్థాపకుడు. సైబర్ క్రైం బారిన పడిన వారికి వెబ్‌సైట్ ద్వారా సేవలు అందిస్తున్నారు. పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా బాధితులకు సహాయం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వడం దగ్గరి నుంచి బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ చేయించడం, లీగల్ కౌన్సెలింగ్ ఇవ్వడం వరకు అన్నింటిలోనూ అండగా నిలుస్తున్నారు.

లక్షల రూపాయలు తిరిగి వచ్చేలా : కొందరు పరువు పోతుందనే భయంతో ఫిర్యాదు చేసేందుకు వెనకడుగు వేస్తుంటే.. మరికొందరు అవగాహన లేకపోవడంతో ఏం చేయలేకపోతున్నారు. అలాంటి వారికి డీజీ రక్ష మార్గదర్శిగా నిలుస్తుందని చెబుతున్నాడు రంజిత్. తమ వెబ్‌సైట్‌ను ఆశ్రయించిన వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తూ ఇప్పటివరకు వందలాది మందికి అండగా నిలిచామని, బాధితులకు చెందిన లక్షల రూపాయలను తిరిగి వచ్చేలా కృషి చేశామని చెప్పారు.

నామమాత్రపు ఫీజుతోనే : ఈ సైబర్ రక్షణ సేవలు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఎక్కడి నుంచైనా 'డీజీ రక్ష' వెబ్‌సైట్ ద్వారా బాధితులు సహాయం పొందవచ్చు. అదీ కూడా కేవలం నామమాత్రపు ఫీజుతోనే ఈ సేవలు అందిస్తున్నట్లు రంజిత్ తెలిపారు. "బాధితులతో మాట్లాడి ముందుగా కౌన్సిలింగ్ ఇస్తాం. బాధితులు పేమెంట్ ఏవిధంగా చేసి మోసపోయారో తెలుసుకుంటాం. తర్వాత సైబర్ క్రైమ్ పోర్టల్‌లో కంప్లెంట ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు పంపుతాం. తర్వాత కోర్టు నుంచి మనీ బ్యాక్ ఆర్డర్ వస్తే ఏం చేయాలి అనే విషయాలపై గైడెన్స్ ఇస్తాం. ఇప్పటి వరకు నా తరపున 50 మందికి పైగా సాయం చేశాను. వాటి విలువ కోట్లలోనే ఉంది. మా సేవలను దేశవ్యాప్తంగా ఎవరైనా వినియోగించుకోవచ్చు. కౌన్సిలింగ్ ఉచితంగా ఇస్తాం. అవసరమైతేనే నామమాత్రపు ఫీజు తీసుకుంటాం"

ప్రలోభాలకు లొంగిపోతే మోసపోతారు : సైబర్ నేరగాళ్లు ఎప్పుడూ ముందస్తుగా ఏదో ఒక ఆశ చూపుతారని అలాంటి ప్రలోభాలకు లొంగకపోతే ఎవరూ మోసపోయే అవకాశమే ఉండదని రంజిత్? అవగాహన కల్పిస్తున్నారు. మోసపోయాక బాధపడటం కంటే ముందే అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండడమే అన్నింటికన్నా ఉత్తమమైన మార్గమని సూచిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ గొప్పోడా.. మీరు గొప్పోరా.. ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై హైపర్ ఆది




**అమరావతి, మే 28:** ప్రొఫెసర్ నాగేశ్వర్ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల అంశంపై జనసేన నేత హైపర్ ఆది స్పందించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పవన్ కళ్యాణ్ గురించి తప్పుగా మాట్లాడారని.. పవన్ కళ్యాణ్ గురించి అలా మాట్లాడితే జనసైనికులు తిరిగి అనడంలో తప్పేము ందన్నారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే ఆయన అభిమానులు ప్రతిస్పంది స్తారనేది గుర్తుపెట్టుకోవాలని సూచించారు .ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ఇప్పట్లో చల్లారేలా లేదు. పవన్ కళ్యాణ్ పట్ల తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు నాగేశ్వర్ ప్రకటించిన తర్వాత వివాదం సద్దుమ ణుగుతుందని అందరూ భావించారు. అయిన ప్పటికీ కేసులు, పోలీసులు అంటూ ఈ అంశం కొనసాగుతూనే వస్తోంది. ఈ క్రమంలోనే బుధవారం రోజున హైదరా బాద్‌లో కొంతమంది జర్నలిస్టులతో కలిసి ప్రొఫెసర్ నాగేశ్వర్ మీడియా సమావేశం నిర్వహించడం.. ఈ సందర్భంగా కొంతమంది పవన్ కళ్యాణ్ గురించి వ్యాఖ్యలు చేయటంతో వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. తాజాగా ఈ అంశంపై జనసేన నేత, కమెడియన్ హైపర్ ఆది స్పందించారు.పవన్ కళ్యాణ్‌తో అమిత్ షా అలా మాట్లాడారని ప్రొఫెసర్ నాగేశ్వర్ తప్పుగా మాట్లాడినప్పుడు.. డబ్బులు తీసుకునే ఆయన అలా అన్నారని జనసై నికులు అనడంలో తప్పేముందని హైపర్ ఆది ప్రశ్నించారు.పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే, ఆయనను అభిమానించేవారు తిరిగి రియాక్టవుతారని స్పష్టం చేశారు.ఇది రేడియో కాలం కాదన్న హైపర్ ఆది.. సోషల్ మీడియా కాలమని ప్రొఫెసర్ నాగేశ్వర్ గుర్తు పెట్టుకోవాలన్నారు. విశ్లేషణలను మాత్రమే స్వాగతిస్తారు కానీ.. ఇలాంటి తప్పులను కాదని స్పష్టం చేశారు. తప్పు మాట్లాడిన కారణంగానే.. ఉపసంహరించుకున్నారని అన్నారు. మీరు అంతలా తప్పు చేసినా కూడా.. "ఆయన అంటే నాకు గౌరవం ఉంది" అని చెప్పిన పవన్ కళ్యాణ్ గొప్పోడా? తప్పు చేసి కూడా అందరినీ కూర్చోబెట్టి పవన్ కళ్యాణ్‌ను తిట్టిస్తున్న మీరు గొప్పోరా?" అని హైపర్ ఆది ప్రశ్నించారు.

పవన్ కళ్యాణ్ గురించి ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల సంచలనం రేపాయి. ఈ వ్యాఖ్యలను ఖండించిన జనసేన నేత నాదెండ్ల మనోహర్.. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను కోరారు. దీంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించారు. అయితే ఈ వ్యాఖ్యలపై మండిపడిన జనసైనికులు పలుచోట్ల ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేయటంతో వివాదం మరింత ముదిరింది.

ఈ క్రమంలోనే కేసులకు భయపడేది లేదన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. తనపై ఏపీలో పెట్టిన కేసులను ఖండించారు. ఇక ఆయనను అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరగటంతో సీనియర్ జర్నలిస్టులు హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఆయనకు మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలోనే కొంతమంది ఆంధ్ర ప్రాంతం, అక్కడి నేతలపై తీవ్రమైన విమర్శలు చేశారు. దీంతో వ్యవహారం రాజకీయంగా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.

## నా భార్యపై ఫోటోలతో నీచంగా.. నాకు కోపం వచ్చింది, కానీ లోకేష్ చెప్పిన ఒక్క మాటతో: కిరాక్ ఆర్పీ ఎమోషనల్



**అమరావతి, మే 28:** తెలుగుదేశం పార్టీ 'మహానాడు' వేదికగా కిరాక్ ఆర్పీ వైఎస్సా ర్‌సీపీపై సెటైర్లు పేల్చారు. తన భార్య గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యారు. సోషల్ మీడి యాలో మార్ఫింగ్ ఫోటోలతో తన భార్యపై తప్పుడు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా అదే స్థాయిలో స్పందిం చాలనుకుంటే.. చంద్రబాబు, లోకేష్‌లు క్రమ శిక్షణగా ఉండాలని చెప్పడంతో వెనక్కు తగ్గాన న్నారు. అందుకే తాను మౌనంగా ఉన్నా నన్నారు.సోషల్ మీడియాలో తన భార్యపై జరిగిన దుష్ప్రచారం గురించి చెబుతూ కమెడియన్ కిరాక్ ఆర్పీ ఎమోషనల్ అయ్యారు. టీడీపీ మహానాడులో ప్రసంగించిన ఆర్పీ.. రాజకీయాల కోసం తను భార్యను దారుణంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. మరీ నీచంగా ఆమెపై ఓయో రూమ్స్ దారుణమైన ట్రోల్స్, తప్పుడు చేశారన్నారు. తన భార్య మార్ఫింగ్ ఫోటోలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేశారని.. తనకు కోపం వచ్చి అదే స్థాయిలో మాట్లాడదామనుకున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ ఉందని.. అలా చేయొద్దని తమ నాయకుడు చెప్పారని.. ప్రతిపక్షాలు ఎంతగా దిగజారి ప్రవర్తించినా.. అధినేత చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే తాను మౌనంగా ఉన్నా నన్నారు. అది పార్టీకి, నేతలకు, కార్యకర్తలకు ఉన్న క్రమశిక్షణగా అభివర్ణించారు. తన భార్యపై తప్పుడు ప్రచారం చేసినా సరే సంయ మనంతో ఉన్నానన్నారు. యువనేత లోకేష్ తనకు అన్ని విషయాలు స్పష్టం చెప్పారని.. బూతులు, తప్పుడు ప్రచారం మనం నైజం కాదనడంతో ఆగిపోయానన్నారు.మహానాడు వేదికపై నుంచి మాట్లాడటం చాలా గర్వంగా ఉందన్నారు ఆర్పీ. సోషల్ మీడియాలో పనిచేసే వారు దాన్ని ఉద్యోగంలా భావిస్తే.. టీడీపీ సైన్యం మాత్రం చేస్తోందన్నారు.


# ఏపీ ప్రజలకు రఘురామకృష్ణంరాజు కీలక సూచన.. పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపు



**అమరావతి, మే 28:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ప్రజల్ని అలర్ట్ చేశారు.. వారికి కీలక సూచన చేశారు. ఒకవేళ ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యం ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ వారు చర్యలు తీసుకోకపోతే ఆ వివరాలను మెయిల్ ఐడీకి పంపాలని కోరారు రఘురామ.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మరోసారి ప్రార్థనా మందిరాలకు సంబంధించిన మైకులపై ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఎక్కడైనా ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యం ఎక్కడ ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు ఎలా ఫిర్యాదు చేయాలో చెబుతూ ఆ ఫారమ్‌ను జత చేశారు. ప్రజలు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లలో మైకుల గురించి వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఒకవేళ 10 రోజులలోగా ఈ మైకు సమస్యకు పరిష్కారం లభించకపోతే.. ప్రార్థనా మందిరాలపై ఇచ్చిన ఫిర్యాదు కాపీతో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పేరు, మొబైల్ వివరాలను మెయిల్ అడ్రస్‌కు పంపాలని సూచించారు.రఘురామకృష్ణరాజు గతంలోనూ ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యంపై డీజీపీతో పాటుగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఛైర్మన్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో.. ప్రజల నుంచి చర్చిలు, కొన్ని దేవాలయాల్లోని మైకుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. చాలామంది ఇదే సమస్యను ప్రస్తావించడంతోనే చర్యలు తీసుకోవాలని తాము ఫిర్యాదు చేశామన్నారు. చట్ట ప్రకారం పోలీసుల అనుమతితో పరిమితమైన డెసిబుల్స్‌లో మైకు ఉపయోగించాలని.. కానీ చాలామంది నిబంధనల్ని ఉల్లంఘించి ఇళ్ల మధ్యలోనే మైకులు పెడుతున్నారని ఆరోపించారు.

ఒకవేళ ఎవరైనా కొత్తగా చర్చిలు, ఆలయాలు నిర్మించాలంటే సొంత స్థలాల్లో పంచాయతీ తీర్మానం ఉండాలని.. అలాగే ఆ జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే నిర్మాణం చేయాలన్నారు. కానీ కొంతమంది మాత్రం ఎలాంటి అనుమతుల లేకుండా ఇళ్ల మధ్యలో చర్చిలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు రఘురామ. జనావాసాల మధ్య చర్చిలు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు.రఘురామ ఈ నెల 11వ తేదీన.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రార్థనా స్థలాలలో లౌడ్ స్పీకర్ల కారణంగా ఏర్పడుతున్న శబ్ద కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డీజీపికి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లౌడ్ స్పీకర్లను నియంత్రించేందుకు శబ్ద కాలుష్య నియంత్రణ, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధ నలను కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు రఘురామకృష్ణంరాజు.

## కూలగొట్టడం, విధ్వంసం చేయడమే గొడ్డలి పార్టీ నైజం: మంత్రి నిమ్మల



**గుంటూరు, మే 28:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నీటిపారుదల శాఖకు రూ.18 వేల కోట్ల బకాయిలు వారసత్వంగా ఇచ్చారని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయడు తెలిపారు. గుంటూరు రాజధాని అమరావతిలో రెండో రోజు నిర్వహించిన మహానాడులో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. నీటిపా రుదల గురించి మాట్లాడాల్సి వస్తే టీడీపీకి ముందు ఆ తర్వాతే అని ఆయన స్పష్టం చేశా రు. ఏ ప్రాజెక్ట్ ఎప్పుడు మొద లుపెట్టాలి.. ఎప్పుడు పూర్తి చేయాలో సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టారని వివరించారు. గొడ్డలి పార్టీ 5 ఏళ్లల చేయలేని పనులు 23 నెలల్లో చేశా మని వివరించారు. చెప్పిన మాట ప్రకారం.. హంద్రీనివా పనులు పూర్తి చేసి తొలి ఏడాదిలోనే 727 కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి కృష్ణాజలాలు తీసుకెళ్లామని స్పష్టం చేశారు.ఈ ఏడాది జూన్‌లో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, ఏపీ సీఎంలు తుంగభద్ర గేట్లను ప్రారంభిస్తారని తెలిపారు. కేవలం 22 నెలల్లోనే పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 2,250 కోట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. పూర్తికానీ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రకాశం జిల్లా రైతాంగాన్ని మోసం, దగా చేశాడంటూ వైఎస్ జగన్‌పై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వంలో వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రూ. 203 కోట్లతో శ్రీశైలం డ్యాం మరమ్మతులు చేపట్టామన్నారు.

## ఆ విషయాన్ని నమ్మిన నాయకుడు సీఎం చంద్రబాబు: కేంద్ర మంత్రి పెమ్మసాని



**అమరావతి, మే 28:** రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం తప్పనిసరి అని నమ్మిన నాయకుడు, ఏపీ సీఎం నారా చంద్ర బాబు నాయుడు అని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం రాజధాని అమరావ తిలో టీడీపీ నిర్వహించిన మహానాడులో రాష్ట్రానికి కేంద్ర సహాయం అనే తీర్మానంపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి కోసం రూ.15,000 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిందని వివరించారు. చరిత్రలో ఎవరూ కదిలించలేని విధంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చామని గుర్తు చేశారు. సంకెళ్లతో అమరావతిని గొడ్డలి పార్టీ బంధిస్తే.. సంకల్పంతో అమరావతిని సాధించామని స్పష్టం చేశారు.గోదావరి నీళ్లు సముద్రంలో కాకుండా రైతు జీవితాల్లో కలవాలనే లక్ష్యంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 2014-19లోనే పోలవరం పనులు 70 శాతం పూర్తి చేశామని.. కానీ గత వైసీపీ ప్రభుత్వం 5 శాతం పనులు మాత్రమే చేసిందని సోదాహరణంగా ఆయన వివరించారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి 30 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కోసం కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసిందని వివరించారు. ఉక్కును కరిగించవచ్చు కానీ.. ఆంధ్రుల సంకల్పాన్ని వైఎస్ జగన్ కరిగించలేదన్నారు.నాడు పంచా యతీ రాజ్ చేశారు.

# 'ఆరోజు వారంతా రేవంత్ రెడ్డిని ఢిల్లీలో కలిశారు.. గతంలో జగన్ చెప్పినట్లే జరిగింది': రోజా ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి, మే 28:** టీడీపీది మహానాడు కాదు దగానాడు అంటూ మండిపడ్డారు మాజీ మంత్రి రోజా. ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు మహిళా రిజర్వేషన్ అడ్డుకున్న కాంగ్రెస్ నేతలతో డిన్నర్ చేశారని.. మహిళా రిజర్వేషన్లు అడ్డుకున్న వారు ద్రోహులంటూ మండిపడ్డారు. గతంలో జగన్ చెప్పినట్లే కాంగ్రెస్‌తో టీడీపీకి హాట్‌లైన్ ఉందన్నారు రోజా.తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యిం దన్నారు మాజీ మంత్రి రోజా. మహానాడు స్టేజ్‌ల మీద రికార్డింగ్ డాన్సులు పెట్టి ప్రజలు తీసుకొచ్చే ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు కూడా మహానాడును పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు.. ఇది మహానాడు కాదు దగా నాడని ప్రజలకు అర్థమైందన్నారు. మహానాడు వేదికపై టీడీపీ నేతల భాష, బాడీ లాంగ్వేజ్ అసహ్యంగా ఉందని.. ఇది సైకిల్ పార్టీ మహానాడా?.. సైకో పార్టీ మహానాడా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ కాలి గోటికి సరిపోని వారు కూడా మహానాడు పేరుతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానాడులో వైఎస్ జగన్ నామస్మరణ చేశారని.. ఆయన పేరు చెబితేనే టీడీపీ నేతలకు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. గొడ్డలి పార్టీ వైఎస్సార్‌సీపీ కాదు టీడీపీనే.. వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరి, టీడీపీకి సంబంధించిన లాయర్ ఒక్కరేనని విమర్శించారు. వివేకా హత్యలో టీడీపీ హస్తముందని ఆరోపించారు.వైఎస్ జగన్ మహిళా పక్షపాతిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చేశారని.. చంద్రబాబు మాత్రం మహిళా కక్షపాతిగా మారారంటూ రోజా మండ పడ్డారు. చంద్రబాబు మహానాడు వేదికగా రెండు నాలుకల ధోరణి ప్రదర్శించారని ధ్వజ మెత్తారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టే రోజే టీడీపీ మహిళా నేతలంతా ఢిల్లీకి వెళ్లారని.. బిల్లు వీగిపోయిన తర్వాత సాయంత్రం పార్టీ చేసుకున్నారని ఆరోపిం చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకు న్నవారిని కలిశారు కాబట్టి వాళ్లంతా మహిళా ద్రోహులన్నారు. మహిళా బిల్లు వీగిపోవడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పార్టీకి వారంతా హాజరయ్యారని.. కాంగ్రెస్‌తో టీడీపీకి హాట్‌లైన్ బంధముందని గతంలో జగన్ చెప్పిన మాట నిజమైందన్నారు. ఉదయం బీజేపీతో బ్రేక్‌ఫాస్ట్, సాయంత్రం కాంగ్రెస్‌తో డిన్నర్ అంటూ టీడీపీని టార్గెట్ చేశారు.కూటమిని ఎన్నికల హామీల గురించి ప్రశ్నిస్తే తల్లి, చెల్లి, గొడ్డలి పార్టీ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు. చంద్రబాబు హెరిటేజ్ ఆస్తుల్లో తల్లికి, చెల్లికి ఎంత వాటా ఇచ్చారో చెప్పాలని.. ఆయన తల్లితో, చెల్లితో ఉన్న ఒక్క ఫోటో బయట పెట్టాలన్నారు. వైఎస్ జగన్ తన చెల్లికి దేశంలో ఎవరూ ఇవ్వని ఆస్తి ఇచ్చారని.. వైఎస్ వివేకా హత్య గురించి అధికారంలో ఉన్న చంద్రబాబును సునీత, షర్మిల ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.

# ఏపీలో కొత్తగా మరో హైస్పీడ్ రోడ్ కారిడార్.. రూ.75,629 కోట్లతో 4 లైన్లు, మారిపోనున్న ముఖచిత్రం



**అమరావతి, మే 28:** ఆంధ్రప్రదేశ్ మీదుగా ఏజెన్సీ మీదుగా హైస్పీడ్ రోడ్ కారిడార్ రాబోతోంది. కోల్ కతా-చెన్నై హైవేకు ప్రత్యామ్నాయంగా ఖరగ్ పూర్-అమరావతి హై స?డ్ రోడ్ కారిడార్‌కు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది.మోర్త్ సూచించిన 3 ఎలైన్‌మెంట్లలో రెండో ఎలైన్‌మెంట్‌కు ఏపీ ప్రభుత్వం మొగ్గు చూపి ంది. ఈ కారిడార్‌లో మొత్తం 1,107 కి.మీ. ఉండగా.. ఏపీలో 457 కి.మీ ఉంది. ఈ హైస్పీడ్ కారిడార్ ఏపీలోని రెండు హైవేలకు సమ్మంతరంగా వెళు తుంది.ఆంధ్రప్రదేశ్ మీదుగా హైస్పీడ్ రోడ్ కారిడార్ రాబోతోంది.. కోల్‌కతా-చెన్నై నేషనల్ హైవే 16కు మరో ప్రత్యామ్నాయంగా పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ నుంచి రాష్ట్ర రాజధాని అమరావతి వరకు 4 లైన్లుగా హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్లాన్ చేశారు. ఈ మేరకు మోర్త్ (కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ) మూడు ఆప్షన్లను సూచిం చింది. ఏపీ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాన్ని వీలైనంత ఎక్కువగా వెళ్లే ఎలైన్‌మెంట్‌కు ఓకే చెప్పింది. ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసేం దుకు ఈ నిర్ణయం తీసుకుంది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు నేషనల్ హైవే 516కి సమాంతరంగా కూడా ఈ కారిడార్ వెళుతుందని చెబుతున్నారు.నేషనల్ హైవే 16లో పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ దగ్గర అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఈ హైస్పీడ్ కారిడార్‌ను మొదటి ఆప్షన్‌గా మోర్త్ సూచించింది. పశ్చిమ బెంగాల్ నుంచి మొదలై.. జార్ఖండ్, ఒడిశాలోని బహరగోరా, పద్మాపూర్ మీదుగా ఏపీలోని పార్వతీపురం, అరకు, పాడేరు, చింతపల్లి, గోకవరం, జంగారెడ్డి గూడెం, ద్వారకా తిరుమల, నూజివీడు మీదుగా ఆరిగిపల్లి దగ్గర అమరావతి రింగ్ రోడ్డులో కలిసేలా మోర్త్ రెండో ఆప్షన్‌ను సూచించింది. ఇక మూడో ఆప్షన్ విషయానికి వస్తే.. పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి జార్ఖండ్, ఒడిశా మీదుగా వచ్చి ఏపీ సరిహద్దులో కుంట, చింతూరు, కుకునూరు, చింతలపూడి, విస్సన్నపేట మీదుగా మైలవరం దగ్గర అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌ను కలిసేలా ప్లాన్ చెప్పారు.

# తిరుమలలో ఒక్క రోజే 4.22 లక్షల లడ్డూల విక్రయం




**తిరుమల :** వేంకటేశ్వర స్వామి కొలువుదీరిన తిరుమల భక్తుల తాకిడి కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో మొత్తం 31 కంపార్టుమెంట్లు నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. బుధ వారం స్వామివారిని 89,403 మంది భక్తులు దర్శించుకోగా 49,958 మంది తలనీలాలు సమర్పిం చుకు న్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.99 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అదేవిధంగా 4.22 లక్షల లడ్డూలను విక్రయించామని, 3,603 మంది వైద్య పరీక్షలు చేయించు కున్నారని వివరించారు.

# ఏపీలో కూటమి పాలనపై జేడీ లక్ష్మీనారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు.. ఏమన్నారంటే



**అమరావతి, మే 28:** సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ తిరుపతిలో పర్యటించారు.. ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏపీ ప్రభుత్వ పాలనపై ఆయన తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో స్కూళ్లు, కాలేజీలు యాక్టివ్ అయ్యాయని.. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా మారుతున్నారని చెప్పుకొచ్చారు. పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని.. వారిని మంచి బాటలో నడిపించాలల్సిన అవసరం ఉందన్నారు లక్ష్మీనారాయణ.ఏపీ ప్రభుత్వంపై జేడీ లక్ష్మీనారాయణ ప్రశంసలుఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పనితీరును సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగయ్యాయని.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు చురుగ్గా పనిచేస్తున్నాయన్నారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ స్కూల్‌కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.. కీలక వ్యాఖ్యలు చేశారు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారు ఉన్నత విద్యావంతులుగా మారుతున్నారన్నారు.. ఉన్నతశిఖరాలను అధిరోహిస్తున్నారు. పిల్లలకు ఏం కావాలన్నది ఇవ్వడం ముఖ్యమని.. అందరు కలిసి పిల్లల్ని ఒక చక్కని బాటలో తీసుకెళ్లడం ప్రధానమైన ఉద్దేశం అన్నారు.దేశంలో డ్రగ్స్ యువతను పట్టిపీడిస్తున్న సమస్యగా మారిందని.. డ్రగ్స్ అలవాటు పడినవారిని రిహాబిలిటేషన్ సెంటర్‌కి తీసుకెళ్లాలన్నారు లక్ష్మీనారాయణ. సమాజాన్ని డ్రగ్స్ నుంచి బయటకు తీసుకురావాలని.. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలన్నారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, సరైన మార్గదర్శకత్వం చాలా ముఖ్యమని.. అదే జీవితంలో విజయానికి కీలకమన్నారు లక్ష్మీనారాయణ. చిన్నతనం నుంచి పిల్లలు ఆలోచనలు, మెదడు చురుగ్గా ఉండేందుకు లక్ష్మీనారాయణ ఐదు రకాల చిట్కాలు చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.లక్ష్మీనారాయణ వరంగల్ ఎన్ఐటీలో మెకానికల్ ఇంజినీరింగ్, ఐఐటీ మద్రాస్‌లో ఎంటెక్ పూర్తి చేశారు. 1999 మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్ అధికారి కాగా.. సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేశారు.. ఆ తర్వాత ఆయన తన ఐపీఎస్ పదవికి స్వచ్ఛంద పదవీవిరమణ చేశారు. ఆ తర్వాత ఆయన జనసేన పార్టీలో చేరి విశాఖపట్నం నుంచి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన జనసేన పార్టీని వీడి సొంతంగా పార్టీని ప్రకటించారు.. కొంత కాలం తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఆయన మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ సంస్థలో (ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆపరేషన్స్) వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈవీ ట్రాన్స్ మేఘా గ్రూప్‌లోని విద్యుత్తు వాహనాలకు సంబంధించిన సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ అనుబంధ సంస్థ. ఈవీ ట్రాన్స్ సంస్థ ద్వారా విద్యుత్ బస్సులకు అవసరమైన ఛార్జింగ్ వ్యవస్థతో పాటుగా బస్సుల నిర్వహణ చూస్తోంది.

Edited, Printed, Published and Owend by kanukula ananthareddy , Printed at anusha prienters , Hyderabad-500001. H. No-74 Jawhar nagagar Chikkadpally Hyderabad
Published at h.no : 10-74 ,Sircilla - 505103, Telangana. Editor : kanukula ananthareddy, (TS 24 0026809) e-mail : netiprabhatadarshini@gmail.com. Cell : 94932 72754